
కలలుకన్న
జీవితం
తన సొంతం
కాలేదనుకున్న
అతనికి మిగిలింది?

# జారుడు మెట్లు





జీవితంలో ఇంతటి విషాదం ఉందని తెలిసీ జీవించడం ఈ అనంతమైన దుఃఖాన్ని రుద్దుకుంటూ బ్రతకడం... ఎంతటి దుర్భరం! అన్ని జీవితాలూ సుఖానికీ దుఃఖానికీ మధ్య పెండ్యులంలా వూగుతో ఉంటే తన జీవితం మాత్రం దుఃఖానికే మధ్య వూగుతున్న భావన.

ఆకాశంమీంచి వయ్యారంగా వొలుకుతున్న వెన్నెల బాల్కనీ అంతా తడిపేసినా పట్టించుకోకుండా పడక్కుర్చీలో పడుకుని, కళ్ళు మూసుకుని, మధ్య మధ్యలో దీర్ఘంగా నిశ్వసిస్తో ఆలోచిస్తున్నాడు రజనీ ప్రసాద్.

ఎన్ని కలలు కన్నాడు తను... రంగు రంగుల కలలు... చదువుకునే రోజుల్లో క్లాస్‌లో ఫస్ట్ ఎప్పుడూ తనే. టీచర్స్ అందరూ "రజనికి చక్కని భవిష్యత్తు ఉంది" అనేవారు. ఏదీ ఆ భవిష్యత్తు? ఎక్కడుందీ? ఇలా హీనంగా - దీనంగా - నికృష్టంగా బ్రతకడమేనా బంగారు భవిష్యత్తు అంటే -

స్కూల్ ఫైనల్లో తను జిల్లాకే ఫస్ట్‌గా వచ్చాడు. అపుడు హెడ్మాస్టరు శాస్త్రిగారు పిలిచి అభినందిస్తూ "ఉద్యోగానికేం ఢోకా లేదోయ్ . ఇంత పర్సెంటేజ్ ఉంటే పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం గ్యారంటీ - దిగులు పడనక్కరలేదు" అన్నాడు. అపుడే తను కసి తీరా తిట్టుకున్నాడు. "ఆఫ్టరాల్ ఆ ఉద్యోగమా - తనలాంటి మేధావి - ప్రతిభా సంపన్నుడు తప్పకుండా కలెక్టర్ అవుతాడు" అని అనుకున్నాడు. కానీ ఆ శాస్త్రి - దట్ బ్లడీ ఫెలో - ఏ నోటితో అన్నాడో -



అక్షరాలా నిజమై కూచుంది.

తనకు మొదటినించీ సెకెండ్ ప్లేస్ ఇష్టం వుండదు. తను సహించలేదు. ఓసారి ఎనిమిదో తరగతిలో తనకంటే ఒక అమ్మాయికి ఓ మార్కు ఎక్కువ వచ్చింది. అపుడు తను మాస్టారి దగ్గిర ఏడుస్తూ రెండు మార్కులు కలపమని ప్రాధేయపడ్డాడు. తననో వెర్రివాడిని చూసినట్లు

చూశారందరూ. ''ఎనిమిదో తరగతిలో - అందునా హాఫ్ ఇయర్లీ పరీక్షలకు ఎందుకం త వర్రీ అవుతావు'' అని మందలించారు. వాళ్లకెలా చెప్తే అర్థమౌతుంది? తనకు సెకెండ్ ప్లేస్ ఇష్టం వుండదని. తనే ఎపుడూ మొదటి స్థానంలో, ఉన్నతమైన స్థానంలో ఉండాలని. మరెవరన్నా ఆ స్థానం లో ఉంటే తను సహించలేడు. భరించలేడు. అంతే.

''ఏవిటీ - అదోలా వున్నారు! మనసు బాగోలేదా'' అతని ముఖంలోకి చూస్తూ అడిగింది అన్నపూర్ణ. అన్నపూర్ణ ఎపుడు బాల్కనీలోకి వచ్చిందో - ఎప్పటినుండి తనను పరిశీలిస్తుందో గమనించకుండా తదేకంగా ఆలోచిస్తున్న రజని ఉలిక్కిపడ్డాడు.

''ఏం లేదు''.

''ఎందుకుండదూ - ఏదో ఒకటి ఉండే ఉంటుంది. చెప్పండి. ఆఫీస్‌లో ఏమైనా గొడవలా - ఆరోగ్యం బాగాలేదా - మీ ఫ్రెండ్స్ ఎవరైనా కన్పించారా''.

ఇబ్బందిగా కదిలాడు రజని. మూడేళ్ళుగా కాపురం చేస్తున్న అన్నపూర్ణ అతన్ని కొంతం అర్థం చేసుకుంది. మార్పుకు అతీతమైన అతనికి లొంగటంలో ఉన్న శాంతి - ఎదురు తిరగటంలోనో - నచ్చచెప్పటానికి ప్రయత్నించటంలోనో ఉండదని రూఢిగా తెల్సుకున్న ఆదర్శ గృహిణి ఆమె.

నేనీ ఉద్యోగం రిజైన్ చేద్దామనుకుంటున్నా'' స్థిరంగా చెప్పాడు రజని.

పిడుగు పడినట్లు అదిరిపడింది అన్నపూర్ణ. నమ్మలేనట్లు చూసింది.

తన ఎదురుగా ఎర్రగా - బుర్రగా - ఎత్తుగా - అందంగా కన్పిస్తున్న తన భర్త మెదడు సరిగ్గా పనిచేయటం లేదేమోనన్న అనుమానం ఓ క్షణం కలిగింది.

''బంగారంలాంటి బ్యాంక్ ఉద్యోగం రిజైన్ చేయడమేమిటండీ - ఎవరైనా వింటే నవ్వి పోతారు— బుగ్గలు నొక్కుకుంటు' బాధగా అంది.

''ఎందుకూ - అదేమన్నా ఆ .సర్ ఉద్యోగమా - బోడి క్లర్క్ ఉద్యో . నా తెలివి - మార్కులు - డిగ్రీలు - ంకులు ఇవన్నీ దేనికి - కూడికలు, తీ డాలు చేయడానికా? ఈ ఉద్యోగానికి క్వాలిఫికేషన్ ఏమిటో తెలుసా - పదో త తి - ఆఫ్టరాల్ పది...''

''అదేం మాటండీ - బ్యాంకుల్లో ఉద్యోగస్థులు సగానికి పైగా గ్రాడ్యుయేట్లు - పోస్ట్ గ్రాడ్యుయేట్లే. అ నా మీది మరీ చాదస్తం. ఆ క్లర్క్ ఉద్యో కోసమే జనాలు పడి చచ్చిపోతుంటే ఆ సర్ ఉద్యోగం అంటారేమిటీ? మరి కొన్నేళ్ళు పోతే మీరూ ఆఫీసర్ అవుతారు'' భర్తకు నచ్చచెప్తూ - భర్తవైపు ప్రేమగా చూ ంది.

''ట్రాష్ - అప్పటి నేను ముసలివాణ్ణయిపోతాను. ఏ టా , డిక్, హ్యారీ అయినా వయసు పైబ లే ఆఫీసర్ అవుతాడు. దానికింతలా కష్టపడి చదవటం - మేధస్సూ - తెలివితే లు లక్కరలేదు''.

అన్నపూర్ణ దిగులుగా చూసింది భర్తవైపు - తన భర్త చాలా ఇంటెలిజెంట్ - ఆ విషయంలో తనకు అనుమానం లేదు. ఎడ్యుకేషన్ క్యారియర్‌లో బోల్డు ర్యాంకు

లూ - మెడల్సూ తెచ్చుకున్న వ్యక్తి. ఎటొచ్చీ తన భర్తకు అర్థం కానిదీ, తనకు అర్థం అయినదీ ఏమంటే - చదువులో చూపించిన ప్రతిభకూ - ఉద్యోగం సంపాదించుకోడానికీ - సంబంధం ఉండాల్సిన అవసరం లేదని. ఆర్డినరీగా డిగ్రీ పాస్ అయిన వ్యక్తి ఐ.ఎ.ఎస్. కావచ్చు. ఇక్కడంతా కాంపిటీషన్. వాటిల్లో ప్రతిభ చూపించాలి - అంతే.

తన భర్త చేసే పని - ఆలోచించే విధానం సరియైనవి కావని తనకు తెలుసు. కానీ అతి మేధావిననే అహం పెంచుకున్న తన భర్త తన మాట వినడని ఈ మూడేళ్లలో బాగా అర్థం చేసుకుంది.

మరోలా నచ్చచెప్పటానికి ప్రయత్నించింది.

“మన పెళ్లికి ముందు మీరు పోస్టల్ ఉద్యోగం రిజైన్ చేశారు కదా”.

“చేశాను. లేకపోతే డిగ్రీ చదివిన నేనూ - ఎనిమిదో తరగతి చదివిన ఆ మడ్డి వెధవా ఇద్దరమూ పక్కపక్కన కూచుని ఒకే క్యాడర్‌లో పని చేయాలా - షిట్ ఐసే - షిట్ - వాడు రోజూ తాగొచ్చి నానా బూతులూ మాట్లాడుతూ పని చేసేవాడు. అదే హోదాలో నేనూ పనిచేసేవాడిని. ఏముందీ తేడా”.

చాలా మెత్తగా నవ్వింది అన్నపూర్ణ. అందులో హేళనా - విస్మయం - విరాకు - బాధా - కోపం అన్నీ కలిసి ఉన్నాయి.

“అతను పోస్ట్‌మేన్‌గా పదిహేనేళ్లు కష్టపడి పనిచేసి క్లర్క్ అయినాడు. మీరు మీకొచ్చిన గొప్ప పర్సెంటేజ్‌తో ఏ రకమైన పరీక్షా - ఇంటర్వ్యూ తతంగం లేకుండా క్లర్క్ అయినారు. అదీ తేడా” అంది.

“ఏమో- అవన్నీ నాకనవసరం. నాకు నచ్చలేదు - మానేశాను. అంతే. ఇపుడు నాకే బ్యాంక్ ఉద్యోగం నచ్చలేదు”.

“ఈ రోజు మా ఆఫీసులో కొత్తగా ప్రొబెషనరీ ఆఫీసర్ ఒకతను జాయినయ్యాడు. అతనెవరో కాదు నాకు మూడేళ్ల జూనియర్. మా ఇంటిదగ్గరే ఉండేవాడు.



## అలవాటు

‘జూ’లోంచి ఒక ఎలుగుబంటి తప్పించుకొని వీధిలోకి వచ్చింది. అంతా పరుగెడుతున్నా పరమయ్య మాత్రం అలాగే వున్నాడు.

“ఏం... మీకు ఎలుగుబంటి అంటే భయంలేదా?” అడిగాడు రాజేషం.

“ఇంట్లో అలవాటేగా” తల్చుకుంటూ చెప్పాడు పరమయ్య.

— కొత్తూరి రాణి
(నాగారం)

నేనే సాయంత్రాలు ట్యూషన్ చెప్పేవాడిని. పరమ మొద్దు - బాగా తిట్టి మరీ చెప్పేవాడిని'' కసిగా అన్నాడు.

''మంచిదేగా - మీ దగ్గర చదువుకున్న అబ్బాయి ఇపుడా పొజిషన్లో ఉంటే మీకు గర్వంగా లేదూ! మీ తమ్ముడే అలా అయితే మీరు సంతోషించరా? ఈ చిన్న రీజన్‌తో ఎవరైనా ఉద్యోగం మానుకుంటారా''.

''అది చిన్న రీజనా'' రజనీప్రసాద్ కళ్ళు క్రోధంతో ఎర్రబడ్డాయి. ఆవేశంతో ముక్కుపుటాలు ఎగరేస్తూ చెప్పాడు.

''నా కళ్ళెదురుగా పెరిగి - నిక్కర్లు సరిగ్గా తొడుక్కోవటం చాతకాని ఆ చవట - రెణ్ణాలుగులు ఎనిమిది అని పదిసార్లు చెపితేకానీ అర్థం చేసుకోలేని ఆ మట్టిబుర్ర వెధవ - నాకు ఆఫీసరా - నేను చేసిన పనిని వాడు చెక్ చేస్తాడా - నెవర్... అలా ఎన్నటికీ జరగనివ్వను''.

ఇక వాదించటం అనవసరం అనుకుంది అన్నపూర్ణ - దీర్ఘంగా నిట్టూర్చింది.

అప్పటికే మేఘాలు పూర్తిగా కప్పేయుటంవల్ల వెన్నెల ఆసాంతం ఆరిపోయింది. చీకటిగా ఉంది బాల్కనీ అంతా... అందులో కూచున్న తన భర్త ముఖం మసిబూసినట్లు కన్పిస్తోంది. భరించలేనట్లు లేచింది అన్నపూర్ణ.

''చాలా రాత్రయింది. ఇక వచ్చి పడుకోండి'' అతని సమాధానంకోసం ఎదురు చూడకుండా లోపలికెళ్ళిపోయింది.

బెడ్ మీద ఆరు నెలల బాబు ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. అచ్చం తన భర్త పోలికే.

''ఆయన మనస్తత్వం మాత్రం రానీయకు భగవాన్'' మనసులోనే దేవుణ్ణి ప్రార్థించుకుని పడుకుంది.

అన్నపూర్ణ నిద్రపోయిన ఎప్పటికోగానీ రజనీప్రసాద్ లోపలికి రాలేదు. అప్పటివరకూ అతను ఒంటరిగా - ఆ బాల్కనీలో - చీకటిలో తన జీవితాన్ని ఎదుటివారి జీవితంతో పోల్చుకుంటూ - మథన పడుతూనే ఉన్నాడు.

★★★

కొన్నాళ్ళు మథనపడ్డాక ఓ శుభ ముహూర్తాన ఉద్యోగానికి రాజీనామా చేశాడు. తానొక్కడే మేధావిననీ - మిగతావాళ్ళంతా వెర్రివాళ్లనీ నమ్మే రజనీ ప్రసాద్‌కు స్నేహితులు బహు తక్కువ. ఓ వేళ ఎవరైనా చొరవ చేసి అతనికి దగ్గిరయినా అతని అహానికి జడిసి పారిపోయేవాళ్ళు.

ఓసారి ఎపుడో రోడ్డుమీద చిన్ననాటి స్నేహితుడొకడు కన్పించి, కౌగిలించుకుని, తెగ సంబరపడిపోతూ హోటలుకి పిల్చుకెళ్ళాడు. అయిష్టంగా - ముభావంగా వింటోన్న రజనీప్రసాద్‌ని గమనించకుండా తన సహజ ధోరణిలో చిన్ననాటి కబుర్లు - సరదాలు - మేష్టార్లని ఎలా ఏడిపించిందీ ఇత్యాదులు అనర్గళంగా మాట్లాడుతున్న ఆ మిత్రుడు చివరికి తను చేస్తున్న ఉద్యోగం చెప్పాడు.

''ఈ మధ్యనే అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా సెలక్ట్ అయ్యాను'' అని చాలా ఆనందంగా చెప్పి కంగ్రాట్స్ కోసం ఎదురు చూస్తున్న క్షణంలో, రజనీప్రసాద్ అసహ్యంగా మొహం పెట్టి -

''కాలేజీ రోజుల్లో అడ్డమైన తిరుగుళ్ళూ తిరిగి – బొటాబొటీ మార్కుల్తో పాస్ అయిన వాళ్లకు ఇలాంటి ఉద్యోగాలు వస్తున్నాయంటే – రాకెంచేస్తాయి – లంచం ఎంతిచ్చావేమిటీ – యాభై వేలా'' అన్నాడు.

కత్తివాటుకి నెత్తురు చుక్క లేకుండా పాలిపోయింది ఆ మిత్రుడి మొహం. నిజంగానే ఏ లంచమూ – రికమండేషన్ లేకుండా వచ్చిందా ఉద్యోగం – అందుకే ఖంగుతిని లెంపలేసుకుని మరలా తిరిగి చూడకుండా వెళ్లిపోయాడు.

రజనీ ప్రసాద్ రాజీనామా చేసినపుడు పెద్దగా ఎవ్వరూ పట్టించుకోలేదతన్ని. ఎవ్వరితో కలవకుండా – ఎవ్వరితో మాట్లడకుండా అలూఫ్‌గా ఉండే రజనీ ప్రసాద్ అంటే ఎక్కువమందికి అయిష్టతే.


తనలాంటి గొప్ప మేధావితో మిక్స్ కావడానికి జంకుతున్నారని గర్వపడే రజనీ ప్రసాద్ రాజీనామా చేసినరోజు చాలా ఆనందపడ్డారు.

బాధ పదిలిందోయ్. ప్రలివాడూ బ్యాంక్ ఉద్యోగమే. మొన్న రోడ్డుమీద శ్రీనివాస్ కన్పించాడు. వాడికి కాలేజీలో ఉన్నప్పుడే బట్టతల ఉండేది. పొట్ట కోసినా అక్షరమ్ముక్క రాని ఫూల్. స్కూల్లో చదువుకునే రోజుల్లో సుబ్బారావు మాస్టారు చావగొడ్తూ ఉండేవారు. పశువుల్ని మేపడానికి కూడా పనికిరావురా వెధవా అని రోజూ తిట్టేవారు. అలాంటి వాడు బ్యాంక్‌లో ఉద్యోగే – ఛ ఛ... ఈ దేశం – ఈ వ్యవస్థ బాగుపడేదెప్పుడో అర్థం కావడం లేదు. ఓవైపు నిరుద్యోగ సమస్య అంటూనే మరోవైపు ఏ అర్హతా లేనివాళ్లకు ఉద్యోగాలు...'' నిట్టూర్చాడు రజనీ ప్రసాద్.

భర్తవైపు విస్మయంగా చూస్తున్న అన్నపూర్ణ – కళ్ళు చెమ్మగిల్లుతుండగా చెప్పింది.

''నేను మిమ్మల్ని ఆజ్ఞాపించేంతదాన్ని కాను. కాళ్లట్టుకుని వేడుకుంటున్నాను.

## స్మోక్‌లెస్ విలేజ్



పశువుల పేడతో 'బయోగ్యాస్'ను ఉత్పత్తి చేసుకుంటే కాలుష్యం లేని చవకైన వంటగ్యాస్ లభిస్తుందని ప్రభుత్వం గ్రామాలకు ఎంతో ధన సహాయాన్ని 'సబ్సిడీ'గా అందజేస్తున్నా... ఇంకా చాలా గ్రామాలు ఈ విషయంలో వెనకబడే ఉన్నాయి. అయితే కర్నాటకలోని బెల్గాం జిల్లాకు చెందిన 'నిట్టూర్' గ్రామం మాత్రం ఈ విషయంలో ఆదర్శంగా నిలిచి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సహాయంతో ఇండియాలోనే మొట్టమొదటి 'పొగలేని గ్రామం'గా రూపుదిద్దుకొంది! ఆ గ్రామంలో అందరూ బయోగ్యాస్‌నే వంటగ్యాస్‌గా వాడుతున్నారట! కంగ్రాట్స్ టూ నిట్టూర్!!

–జూపిటర్

ఏం చేసినా - నన్నూ, మన పసివాడినీ దృష్టిలో పెట్టుకుని చేయండి. అంతే నేను కోరేది.

ఒక పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీతోపాటు, లా డిగ్రీ కూడా ఉన్న రజనీ ప్రసాద్ ప్రాక్టీస్ పెట్టాడు. ఆఫీస్ గదికోసం, పుస్తకాలకోసం అన్నపూర్ణ నగలూ, ఇంట్లోని వస్తువులూ అమ్మేశాడు. చూస్తూ గుడ్ల నీరు కుక్కుకోవటంతప్ప ఏమీ చేయలేని దయనీయమైన స్థితిలో ఉండిపోయింది అన్నపూర్ణ. ఆ ప్రాక్టీస్‌తోపాటు ఇన్‌కంటాక్స్, సేల్స్ టాక్స్ కన్‌సల్‌టెన్సీ కూడా చేపట్టాడు.

అతనికిపుడు మహదానందంగా వుంది - ఈ ఫీల్డ్‌లో తన మిత్రులు ఎక్కువ మంది తారసపడే అవకాశం తక్కువ. అదీగాక ఆఫీసులో అఆలు రాని ప్రతి అడ్డమైన ఆఫీసర్ చేతా తిట్లూ- చివాట్లూ తినడం - కులం వల్లనో - కాళ్ళు పట్టుకునో ప్రమోషన్లు తెచ్చుకున్న సన్నాసులకింద పని చేయాల్సిన అగత్యం తప్పిపోవటం చాలా ఆనందంగా ఉందతనికి.

రజనీ ప్రసాద్ దగ్గిరకో పెద్ద ఇన్‌కంటాక్స్ కేసొచ్చింది. అతను డాక్టర్... తన ఇంటి దగ్గిరే ఇల్లు... ఓ మెటర్నిటీ హోం... మరో నర్సింగ్‌హోం... రెండు మెడికల్ షాపులు - ఒక డయాగ్నొస్టిక్ సెంటర్ - పెద్ద బంగళా - కార్లు అన్నీ ఉన్నాయతనికి. ఆ ఇంట్లోని నలుగురు సభ్యులూ - ఒక్కొక్కరి ఆదాయం రెండు లక్షల పైనే చూపిస్తున్నారు.

రజనీ ప్రసాద్‌కి తన ప్రతిభ మీద బోల్డంత నమ్మకం కలిగింది. లేకపోతే అంత పెద్ద కేస్ తనదాకా రావడం ఏమిటి! ఇంతకుముందు ఉన్న ఆడిటర్ సవ్యంగా పని చేయడం లేదని ఆ కేస్‌ని తనకు అప్పగించటం జరిగింది. ఎటొచ్చీ రజనీకి తెలీని విషయం ఒకటుంది. ఈ కేస్ తన భర్తకు రావటంకోసం అన్నపూర్ణ పడిన పాట్లు - ఆ డాక్టర్ని బతిమాలి - ప్రాధేయపడి ఒప్పించడం -

ఆ కేస్ హియరింగ్‌కి ఇన్‌కంటాక్స్ ఆఫీస్‌కి వెళ్లాడు రజనీ ప్రసాద్. కేస్ పేరు విజిటర్స్ బుక్‌లో రాసి ఓ గంట కూచున్నాక ప్యూన్ వచ్చి చెప్పాడు లోపలికి వెళ్లమని.

లోపలికి ప్రవేశిస్తూనే ఆఫీసర్‌కి విష్ చేయబోయిన రజనీ ప్రసాద్ అచేతనావస్థలో నిలబడిపోయాడు. ఎదురుగ్గా తన క్లాస్‌మేట్ సుధాకరరావు. నేమ్ ప్లేట్‌మీద ఏ.యస్.రావ్ అని ఉంటే ఎవరో అనుకున్నాడు. ఇపుడతను ఐ.ఆర్.యస్. ఆఫీసర్ - అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కం టాక్స్ - మరి తను?

"మీరు... నువ్వు... రజనీ ప్రసాద్‌వి కదూ" కళ్లలో ఆనందం - ఆశ మెరుస్తూ ఉంటే అన్నాడు సుధాకర్ కొద్దిగా లేచి నిలబడుతూ.

సమాధానం ఇవ్వకుండా నిలబడిన రజనీ ప్రసాద్ దగ్గరకు నడిచి ఆప్యాయంగా భుజంమీద చేతులు వేసి "ఎంతాశ్చర్యం - నువ్వేమీ మారలేదు. ప్రాక్టీస్ చేస్తున్నావట" అంటూ తన ఎదురు కుర్చీలో కూర్చోబెట్టాడు. చాలా పెద్ద టేబిల్ - దానిపై పరిచిన - అందమైన ఖరీదైన క్లాత్ - ఓవైపు ఫోన్-

ఎంతటి దర్జా – ఎంతటి హుందాతనం...

సుధాకర్ తన కుడివేలివైపు టేబిల్‌కి పక్కగా ఉన్న స్విచ్ నొక్కాడు. బైట బజర్ మోగింది. తలుపు తోసుకుని ప్యూన్ వచ్చి "సార్" అంటూ వినయంగా నిలబడ్డాడు.

"రెండు కాఫీ చెప్పు" ఆ గొంతులో ఎంతటి దర్పం!

రజనీప్రసాద్ గుండె మండిపోతోంది.

"రజనీ – ఇపుడు చెప్పు – ప్రాక్టీస్ ఎలా ఉంది – ఎంతమంది పిల్లలు – ఎక్కడుంటున్నావ్...

నీకు తెలుసా – మన సుందరం కూడా ఈ ఊళ్ళోనే ఉనానడు... మన కాలేజీ రోజులు బావుండేవి కదూ – నువ్వూ, నేనూ, సుందరం కలిసి ఒకే రూంలో చదువుకునేవాళ్ళం. నువ్వు నిద్రపోదామని చెప్పి – మేం ఇద్దరం నిద్రపోయాక – లేచి చదువుకునేవాడివి –

ఎపుడూ నీకే ఫస్ట్‌మార్క్ వచ్చేది. మేం ఎలా ఈర్ష్య పడేవాళ్ళమో నిన్ను చూసి".

కాఫీ రావటంతో సుధాకర్ ఆ జ్ఞాపకాల నుంచి బైట పడ్డాడు.

తల పట్టుకుని విషాదంగా కూచున్న రజనీప్రసాద్ వాలకం సుధాకర్‌కి అర్థం కాలేదు.

ఇన్నాళ్టికి మనం కల్సుకున్నందుకు చాలా ఆనందంగా వుంది అనబోయి ఆగిపోయాడు


"ఏం అలా వున్నావు?"

"ఒంట్లో బాగోలేదు. తల నొప్పిగా వుంది" ఇబ్బందిగా అన్నాడు రజనీప్రసాద్

"అలానా మరి చెప్పవేం – నీ కేస్ వచ్చేవారం తీసుకుంటాన్లే – ఉండేదెక్కడ" కుతూహలంగా అడిగాడు సుధాకర్.

నాకెలాగో ఉంది. ఈసారి వచ్చినపుడు వివరంగా చెప్తాను" అంటూ లేచాడు రజనీప్రసాద్.

మొహానికి గంటు పెట్టుకుని ఆ రూంని ంచి బైట పడ్డాడు.



నిప్పులమీద నడుస్తున్నట్లుంది రజనికి గాలి ఆడని చీకటి గదిలో బంధించినట్లుంది.

"ఛీ— ఏం జీవితం నాది" విసుక్కున్నాడు రజని.... యింతటి నిస్సారమైన— అర్థహీనమైన బ్రతుకు బ్రతకడం కన్నా చావు నయం అనుకున్నాడు స్థిరంగా.

"నాతోపాటు చదివిన ఓ వ్యక్తి ఉన్నత హోదాలో ఉండగా నేనెక్కడ ఉన్నాను... అతని ఎదురుగా నిలబడి అతనికి శాల్యూట్ చేయాల్సిన అధోస్థితిలో... ఐ హేట్ మై సెల్ఫ్... ఐ పిటీ మై సెల్ఫ్" అనుకున్నాడు.

తన పేదరికం— తల్లిదండ్రుల నిరాసక్తత — అన్నీ గుర్తొచ్చాయి రజనికి... ఆ రోజుల్లో ఏ కొద్ది ఆసరా ఉన్నా తనూ ఉన్నత స్థితికి చేరుకునేవాడే... ఏ పూటకాపూట తిండికోసం వెతుకులాట... పుస్తకాలు కొనడానికి, ఫీజులు కట్టడానికి కూడా గతిలేని దయనీయమైన స్థితి... అందుకే డిగ్రీ అయిన వెంటనే ఉద్యోగం చేయటం అత్యవసరమైపోయింది తనకు. పోస్టల్ ఉద్యోగంలో జాయినయిపోయాడు. అటువంటి ఉద్యోగం చేయాల్సి వచ్చినందుకు కలిగే అశాంతి— తన తోటి విద్యార్థులంతా పై చదువులు చదువుతున్నారన్న దుగ్ధ. అందుకే వాళ్లకన్నా ఎక్కువ చదవాలన్న పట్టుదలతో ప్రైవేట్‌గా పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేశాడు. ఆ తర్వాత లా డిగ్రీ చదివాడు. ఈ ఆరాటంలో వయసు పైబడటం గమనించనే లేదు. ఎక్కువ చదవాలనీ— ఆ చదువులో ఫస్ట్ తనే రావాలనే ఆరాటంలో ఉద్యోగాల విషయం పట్టించుకోలేదు రజని. ఏదో అదృష్టం కొద్దీ చివరి ఛాన్స్‌లో బ్యాంక్ ఉద్యోగం వచ్చింది.

రజనికి సుందరం గుర్తొచ్చాడు. ఇదే వూళ్లో ఉన్నాడట. తనకంటె హీనమైన, దుర్భరమైన పేదరికంలో ఉండి చదివాడు సుందరం. ఇపుడు ఏం చేస్తున్నాడో— ఏం చేస్తుంటాడు! ఏ ఆఫీస్‌లోనో గుమస్తాగా ఉండి ఉంటాడు. పేదరికపు పడగ నీడలో పుష్పించటం కూడానా— ఎండి మాడిపోవటం తప్ప— "ఐ హేట్ పావర్టీ" అనుకున్నాడు రజని.

భర్త చెప్పిందంతా నిన్న అన్నపూర్ణకు కోపమూ— విసుగూ రాలేదు. జాలి వేసింది. రజనీప్రసాద్ ఇన్‌కంటాక్స్ కేసులన్నీ వదులుకున్నాడు.

* * *

"అన్నపూర్ణా" బైట నుండే పెద్దగా పిలుస్తూ లోపలికొచ్చిన భర్త వైపు ఆశ్చర్యంగా చూసింది అన్నపూర్ణ.

రజనీ ప్రసాద్ తన అసలు వయసుకన్నా పదేళ్లు పెద్దవాడిలా కన్పిస్తున్నాడు. మొహంలో అపుడు ముడుతలు వచ్చేశాయి. జుట్టు బాగా నెరిసింది. కళ్లు కాంతివిహీనాలై— అఘాతాల్లో కూరుకుపోయినట్లు కన్పిస్తున్నాయి. దవడ ఎముకలు పొడుచుకు వచ్చి స్పష్టంగా కన్పిస్తున్నాయి. అనంతమైన నైరాశ్యం ఘనీభవించి రూపుదిద్దుకున్నట్లు కన్పిస్తున్నాడు రజనీ ప్రసాద్.

"ఏమైందండీ" అంది ఆందోళనగా.

ఇంట్లోకి రాగానే ఓ కుర్చీలో

కూలబడ్డాడు రజని. ఇంటిని పరిశీలనగా చూశాడు. నవారంతా తెగిపోయి, శిథిలావస్థలో ఉన్న ఓ కుక్కి మంచం మాసిపోయి చినిగిపోయిన దుప్పట్లు— ఎపుడో కొన్న రెండు కుర్చీలు— ఓ చెక్క టేబులు— పేదరికం అంగుళం అంగుళం పర్చుకుని ఉన్నట్లుంది.

''నాతోపాటు బ్యాంక్ క్లర్క్‌గా పనిచేసినతను కన్పించాడు. ఇపుడు ఆఫీసరట. తన ఇంటికి పిల్చుకెళ్లాడు... స్వంత ఇల్లు... భవంతిలా ఉంది... చక్కటి ఫర్నిచర్... ప్చ్... మనిల్లు చూడు... ఎలా ఉందో.

అన్నపూర్ణ బాధగా నవ్వింది.

''మీరు ఉద్యోగం వదిలి పదేళ్లు దాటింది అతను పరీక్షలన్నీ ప్రాసై ఉంటాడు. ప్రమోషనొచ్చింది. మీరూ బ్యాంక్‌లో ఉండి ఉంటే మీ తెలివితేటలకు అతనికంటే ముందే ఆఫీసర్ అయి ఉండేవారు'' బుజ్జగిస్తూ అంది.

''ఈ అద్దె యిల్లూ— ఈ దారిద్ర్యం— ప్చ్— అంతా నా వల్ల మీకు కలిగిన దుస్థితి'' రజనీప్రసాద్ గొంతు గాద్గదికమైంది.

''జరిగిపోయిన విషయాల గురించీ— తీసుకున్న నిర్ణయం గురించీ పశ్చాత్తాప పడటం కన్నా నరకం మరొకటుండదు. ఇపుడు మనకేం తక్కువైందనీ— ఉన్నదాంట్లో సంతృప్తిగా ఉన్నాం కదా— ఎవరి ముందూ చేయిచాపాల్సిన పరిస్థితి రాలేదుగా''.

రజనీ ప్రసాద్ చేతుల్లో ముఖం దాచుకున్నాడు. మెల్లగా రోదిస్తున్నాడు.

''అన్నపూర్ణా— నాది చాలా నిరర్థకమైన బ్రతుకు. ఈ అశాంతిని నేను భరించలేను. నాకెక్కడికయినా పారిపోవాలనిపిస్తుంది. ఈ మనుషులెవరూ కన్పించని చోటికి— నన్నెవరూ కించపర్చని చోటికి— నా అసమర్థత గురించీ— వైఫల్యాల గురించీ ఎవరూ ఎగతాళిగా నవ్వుకోని చోటికి... ఎక్కడికైనా — ఒంటరిగా— ఈ భవబంధాలకు దూరంగా శాంతిని వెదుక్కుంటూ... ''

## చప్పట్లు!



మంత్రి గర్వంగా అడిగాడు
''సెక్రటీ! ఆ మీటింగ్‌లో నా ప్రతీ మాటకూ చప్పట్లు కొట్టారు కదా!''
''ఆ... అది కాదండి. ఆ ప్రాంతంలో, దోమలెక్కువగా వున్నాయండి''.

— కె. వెంకటరామారెడ్డి
(కొమరిపాలెం)

వెక్కి వెక్కి ఏడుస్తున్న రజనీ ప్రసాద్‌ని ఓ క్షణం తదేకంగా చూసింది అన్నపూర్ణ— వాత్సల్యం పుట్టుకొచ్చింది. పసిబిడ్డని చూసినపుడు తల్లికి కలిగే వాత్సల్యం... రజనీప్రసాద్‌ని తనకు దగ్గరగా లాక్కుంది.

"అశాంతి పొందాల్సినంత మనకేం తక్కువ లేదండీ... తింటానికీ— కట్టుకోడానికీ ఏ లోటూ లేదు మనకు. ఉన్నదానితో సంతృప్తి పడినవాడి కంటే ధనవంతుడు ఎవ్వరూ ఉండరు".

రజనీప్రసాద్ తలని నిమురుతూ చెమర్చిన కళ్లతో అనుకుంది "ఈ రోజు విరగబూస్తున్న వెన్నెలని అనుభవించకుండా ఎపుడో రాబోయే అమావాస్య గురించి బాధపడే మనస్తత్వం— తనకాళ్ల దగ్గిర తచ్చాడుతున్న అదృష్టాన్ని పట్టించుకోకుండా ఎదుటివాడి ఔన్నత్యాన్ని చూసి క్షోభపడే ఈ మనస్తత్వం నా కొడుక్కి రాకుండా చూడు భగవాన్".

* * *

రజనీ ప్రసాద్ ఆరోగ్యం రోజురోజుకూ దిగజారిపోతున్నది. ఎపుడూ ఏదో పోగొట్టుకున్నట్లు దిగులుగా— జీవితభారాన్ని మోయలేక నడుములు విరిగి పడిపోయిన వ్యక్తిలా— ఉంటాడు.

ఏ పేపరో చదువుతూ హఠాత్తుగా "అన్నపూర్ణా— యిది విన్నావా— యిపుడిపుడే పేరు తెచ్చుకుంటున్న నిర్మాత హరిబాబు ఒకప్పుడు నా క్లాస్‌మేట్— అతనికీ సంవత్సరం నంది అవార్డ్ వచ్చింది. ఈ ఫోటో చూశావా— యితనే— అపుడెలా ఉండేవాడో — అర్భకుడిలా— పదో తరగతి నాల్గుసార్లు తప్పి... ప్చ్... ఇపుడు గొప్ప నిర్మాత— కార్లు— బంగళా— దర్జా..."

"పోన్లెండి. నిర్మాత కావడంలో గొప్పేముంది— డబ్బుంటే మీరూ ఓ మంచి సినిమా తీయగలరు" అంటుంది బుజ్జగింపు ,,' అన్నపూర్ణ.

"వాడి స్వార్జితమా ఏమన్నానా— వాళ్ల నాన్న పదిమందినీ ముంచి సంపాయించిన డబ్బు— పాపిష్ఠి డబ్బు" అక్కసుగా అంటాడు.

మరెప్పుడైనా "యిపుడు కలెక్టర్ ఎవరనుకుంటున్నావ్— నాకు ఆరేళ్ల జూనియర్— మా యింటికి దగ్గరలో కొన్నాళ్లు ఉన్నార్లే— వాళ్లమ్మను డబ్బున్న ఓ ఆసామీ ఉంచుకున్నాడు. అలా పుట్టిన వాడే— ఛీ— అదీ ఓ బతుకేనా" మొహం వికారంగా పెట్టి అంటాడు.


తన భర్త మనసు రోజురోజుకూ వికృతమైన ఆలోచనలకూ— ఈర్ష్యకూ— ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌కీ లొంగిపోయి— కుళ్లిపోవటం చూస్తూ గుడ్లనీరు కుక్కుకుంటోంది అన్నపూర్ణ.

రజనీప్రసాద్‌కి అపుడపుడూ గుండెనొప్పి రావటం ప్రారంభించింది. మొదటిసారి స్ట్రోక్ వచ్చినపుడు డాక్టర్ దగ్గరకు పిల్చుకెళ్లబోతే "ఏం— ఆ డాక్టర్ నా కంటే మేధావినా— బోల్డు డబ్బులుపోసి డిగ్రీ సంపాదించి ఉంటాడు. వాడిదగ్గర నాకు ట్రీట్‌మెంట్ ఏమిటి" అని నానా హంగామా చేశాడు.

రెండోసారి స్ట్రోక్ కొద్దిగా బలంగానే

వచ్చింది. అందరి సలహామీద ఆ వూళ్లోని ప్రముఖ కార్డియాలజిస్ట్ దగ్గరకు పిల్చుకెళ్లింది అన్నపూర్ణ. హాస్పిటల్లో ఆ డాక్టర్ని చూడగానే పెద్దగా అరిచి పడిపోయాడు రజనీప్రసాద్. డాక్టర్లు శాయశక్తులా ప్రయత్నించినా అతన్ని బ్రతికించలేక పోయారు.

తన క్లాస్‌మేట్‌నీ— తన రూంమేట్‌ను బ్రతికించుకోలేక పోయినందుకు ఎంతో కుమిలిపోయాడు డాక్టర్ సుందరం— ప్రముఖ కార్డియాలజిస్ట్.



డిజైన్: ఆర్. తారా బాలకృష్ణ (హైదరాబాద్)